## మనస్తాపంతో కౌలురైతు ఆత్మహత్య

**పూడూరు, మార్చి 16, ప్రభాతవార్త :** చేసిన అప్పులు ఎలా తీర్చాలని మదనపడుతూ,మనస్తాపంతో ఓకౌలురైతు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన వికారాబాద్ జిల్లా పూడూరు మండలంలో చోటుచేసుకుంది. చెన్‌గోముల్ ఎస్ఐ మధుసూధన్‌రెడ్డి కథనం ప్రకారం.. పూడూరు మండలం కుత్బుల్లాపూర్‌కు చెందిన కుర్వరాజు (28)కి గత ఎన్మిదేళ్లక్రితం మమతతో వివాహం జరిగింది. వీరు మూడేళ్లుగా గ్రామానికి చెందిన దొడ్ల రాజేందర్‌రెడ్డి వద్ద 6ఎకరాల భూమిని కౌలుకు వేసుకొని జీవనం సాగిస్తున్నారు.అయితే వ్యవసాయం పెట్టుబడులకోసం రాజు తన భార్యవద్ద ఉన్న బంగారు ఆభరణాలు గిరువు పెట్టి, ఇతర ప్రైవేటు వ్యక్తుల వద్దకూడా అప్పులు తెచ్చాడు.పంటలు సరిగ్గా పండ కపోవడంతో తెచ్చిన అప్పులు తీర్చలేక తరచూ మదనపడేవాడు.ఈ క్రమంలో శుక్రవారం తీవ్రమస్థాపం చెందిన రాజు సాయంత్రం గ్రామానికి చెందిన లక్ష్మారెడ్డి ఖాళీస్థలంలో ఉన్న తుమ్మచెట్టుకు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి ఇద్దరు పిల్లలు వైష్ణవి,నితీష్‌కుమార్‌లు ఉన్నారు. మృతుడు రాజు తండ్రి కుర్వ అంజయ్య ఫిర్యాదు మేరకు చెన్‌గోముల్ పోలీసులు శనివారం కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## రేపటి నుంచి పదో తరగతి పరీక్షలు

### పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

### 574 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు : మండల విద్యాధికారి

**పెద్దేముల్, మార్చి 16, ప్రభాతవార్త:** ఈ నెల 18 సోమవారం (రేపటి) నుంచి 10వ తరగతి పరీక్షలు నిర్వహించనున్నట్లు మండల విద్యాదికారి వెంకటయ్యగౌడ్ తెలిపారు. ఈ సందర్బంగా యంఈఓ వెంకటయ్యగౌడ్ మా ట్లాడుతూ పెద్దేముల్ మండలంలో మూడు పరీక్ష కేంద్రాలకు గానుపెద్దేముల్ జడ్‌పిహెచ్‌ఎస్ - 198 (బాలుర), జడ్‌పిహెచ్‌ఎస్- 182 ( బాలికల), మం బాపూర్ జడ్‌పిహెచ్‌ఎస్‌లో -194 మొత్తము 574 మందివిద్యార్థులు పరీక్ష లు రాయనున్నట్లు చెప్పారు. అన్ని పరీక్ష కేంద్రాలలో సీసీ కేమేరాలతో పాటు 144 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు. ఉదయం9-30 నుంచి మధ్యాహ్నం 12-30 గంటల వరకు పరీక్షలు కొనసాగుతాయని అన్నారు. విద్యార్థులకు సరిపడా ఫర్నిచర్, తాగునీరు. వాష్‌రూమ్‌తదితర సదుపాయా లు కల్పించినట్లు చెప్పారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లొనుకాకుండా పరీ క్షలు ప్రశాంతంగా వ్రాసి ఉత్తమ ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణరెడ్డి

## పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి

### జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త** పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతారణంలో జరిగేలా సహకరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి కోరారు.శనివారం పార్లమెంటరీ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన సందర్బంగా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతు ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.జిల్లాలో ఎన్నికలు సజావుగా ప్రశాంతంగా జరిగే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అనుసరించి ఎన్నికలు సాఫీగా,సజావుగా జరిగేలా సమావేశాలు,ర్యాలీలు నిర్వహించే క్రమంలో అనుమతులు పొందాలని తెలిపారు.సి.విజిల్ ద్వారా ప్రజల ఫిర్యాదులు స్వీకరించి తదనుగుణంగా సమస్య పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామన్నారు.ఇప్పటికే అకౌంట్స్, ఎస్ఎస్.టి,విఎస్టీ,విధిని,ఫ్లయింగ్ స్క్వాడ్ బృంధాలను సిద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు.జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి మాట్లాడుతు శాంతి భద్రతలను కాపాడే దిశగా శాఖా పరంగా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.జిల్లా సరిహద్దులో 7 అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం జరగిందని తెలిపారు. అవసరాన్ని బట్టి పెంచుతామన్నారు.ఇప్పటికే 208 లైసన్స్ ఆర్మ్స్ డిపాజిట్ చేసుకోవడం జరిగిందని తెలిపారు.ఎన్నికల నియమ నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్,ఆర్డీఓలు శ్రీనివాస్‌రావు,ఎం.వాసుచంద్రలు ఉన్నారు.

## ఎన్నికల నిబంధనలు పకడ్బంధీగా అమలు చేయాలి : కలెక్టర్

### మోగిన ఎన్నికల నగారా అమల్లోకి వచ్చిన కోడ్

### మే 13న పోలింగ్.. జూన్ 4న కౌంటింగ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 16, ప్రభాతవార్త**



ఎన్నికల నిబంధనలు పకడ్బంధీగ అమలు చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ అధికారులను ఆదేశించారు. శనివారం భారత ఎన్నికల సంఘం సార్వత్రిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసినందున నోడల్ అధికారులతో కలెక్టర్ సమావేశంను నిర్వహించారు. ఈ సందర్బంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నిర్వాహణకు సంబంధించి షెడ్యూల్ విడు దల చేసిందని, ఈ నెల 18న నోటిఫికేషన్ వస్తుందన్నారు. ఏప్రిల్ 18నుంచి ఏప్రిల్ 25వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందన్నారు. ఏప్రిల్ 26వరకు నామినేషన్ల స్క్రూట్నీ, ఏప్రిల్ 29వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుం దన్నారు. మే 13న పోలింగ్ (ఎన్నిక), జూన్ 4న కౌంటింగ్ నిర్వహణ ఉంటుందన్నారు. ఎన్నికల నిబంధనలు పకడ్బంధీగ క్షేత్రస్థాయిలో అమలు చేయాలని, 24,48,72 గంటలలో నిబంధనల మేరకు ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్, ప్రైవేట్ స్థలాల్లో పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సిలు, అడ్వర్టయిజ్ మెంట్స్, కటౌట్స్ తొలగించాలన్నారు. 1950ద్వారా కంట్రోల్ రూమ్ ద్వార వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాలని, అలాగే సి విజిల్ యాప్ ఫిర్యాదులను వంద నిమిషాల్లో పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఎంసిసి టీమ్‌లు క్షేత్రస్థాయిలో నిబంధనలు అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ హరిప్రియ, నోడల్ అధికారులు, ఎన్ని కల సూపరిండెంట్లు రాజేశ్వర్‌రెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఇక ప్రజావాణి రద్దు : కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 16, ప్రభాతవార్త**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో జరిగే ప్రజావాణిని రద్దు చేయటం జరిగిందన్నారు. పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన తరువాత తిరిగి యధావిధిగా ప్రజావాణి కొనసాగుతుందన్నారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని జిల్లా అధికార యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ గౌతమ్ కోరారు.

## అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్ అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు : తహసీల్దార్

శామీర్‌పేట, మార్చి 16, ప్రభాతవార్త పార్లమెంట్ ఎన్నికల కోడ్ శనివారం సాయంత్రం అమలులోకి వచ్చింది. శనివారం సాయంత్రం శామీర్‌పేట మండల తహసీల్దార్,ఎఆర్ఓ యాదగిరిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలు లోకి వచ్చినందున ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో పార్టీలకు సంబంధించిన కటౌట్లు, బ్యానర్లు, పార్టీల జెండాలు తీసివేయాలని అన్నారు. ఏ పార్టీ వారు అయినా సభలు, సమావేశాలు ఏర్పాటు చేయాలంటే అనుమతులు తప్పకుండ తీసుకోవాలన్నారు. ఎన్నికల కోడ్ పార్లమెంట్ ఎన్నికలు పూర్తి జరిగే వరకు ఉంటుందన్నారు. వివిధ పార్టీలకు చెందిన వారు వెంటనే వాల్‌పోస్టర్లు, బ్యానర్లు, ప్రహరీపై రాతలు తీసివేయాలన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ సూచనలు చేయటం జరుగుతుందన్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని తహసీల్దార్ యాదగిరిరెడ్డి స్పష్టం చేశారు.

# పది పరీక్షల కోసం పకడ్బంధీ ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

### మేడ్చల్ విద్యాశాఖ అధికారి విజయకుమారి

### ఈ నెల 18వ తేదీ నుంచి ఏప్రిల్ 2వరకు పరీక్షల నిర్వాహణ

**తాండూరు, మార్చి 16, ప్రభాతవార్త :** జిల్లాలో ఈ నెల 18 నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 13, 412మంది విద్యార్థులు హజరుకానున్నట్లు వివరించారు. బాలురు 6913, బాలికలు 6499మంది పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 80 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ఉదయం 9-30గంటల నుండి మధ్యాహ్నం 12-30గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 5నిమిషాలు ఆలస్యంగా వచ్చినా 9-35గంటల వరకు పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి గంట ముందుగానే చేరుకోవాలని సూచించారు. విద్యార్థులందరూ వారి వారి హాల్ టికెట్లు సరిచూసుకోవాలని, ఒక రోజు ముందుగానే పరీక్ష కేంద్రాలను సదర్శించాలని తెలిపారు. విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్ష రాసేందుకు అన్ని పరీక్ష కేంద్రాలలో తగు జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందన్నారు. విద్యార్థులు కూడా వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఆరోగ్యం పట్ల శ్రద్ద వహిచాల్సిందిగా సూచించారు. అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పరీక్ష కేంద్రాలలోకి ఎలాంటి ఎలక్ట్రిక్ పరికరాలు, సెల్ ఫోన్‌లు ఎట్టి పరిస్థితిలో అనుమతించడం కుదరదని తెలిపారు. పరీక్ష కేంద్రంలో, పరిసరాల్లో సెల్ ఫోన్‌లు పూర్తిగా నిషేధిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే జిల్లా విద్యాశాఖ కార్యాలయంలోని 08416- 235245 ఫోన్ ద్వార సంప్రదించగలరని తెలిపారు.



మాట్లాడుతున్న మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి మాట్లాడుతున్న

### మేడ్చల్ జిల్లాలో..

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 16, ప్రభాతవార్త**

పదవ తరగతి పరీక్షల నిర్వాహణ కోసం పకడ్బంధీగ ఏర్పాట్లు చేసినట్లు, ఈ పరీక్షలు ఈ నెల 18నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు జరుగుతాయని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా విద్యాశాఖ అధికారిణి విజయకుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ పదవతరగతి పరీక్షల నిర్వాహణ కోసం 231పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు పరీక్షలు జరుగనున్నట్లు తెలిపారు. సైన్స్ పేపర్‌కు సంబంధించి మాత్రం పార్ట్-1భౌతిక శాస్త్రం,పార్ట్-2 జీవశాస్త్రం వేరువేరు తేదీలందు ఉదయం 9.30గంటల నుంచి 11గంటల వరకు నిర్వహించబడుతాయన్నారు. విద్యార్థులకు హాల్‌టికెట్స్ అన్ని సంబంధిత పాఠశాలలకు అందజేశామని, విద్యార్థులు ప్రధానోపాద్యాయుల నుంచి పొందాలని ఆమె సూచించారు. అదే విధంగ హాల్‌టికెట్లు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.డిఎస్ఇ.తెలంగాణ.జిఒవి.ఇన్ వెబ్‌సైట్ నుంచి పొంది పరీక్షలకు హాజరు కావచ్చన్నారు. అభ్యర్థులకు (విద్యార్థులకు) గ్రేస్ పీరియడ్ 5నిమిషాలు ఆలస్యమైన పరీక్ష హాల్‌లోకి అనుమతి ఇస్తారని, ఉదయం 9.35గంటలలోపు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి ఇస్తారని ఆమె వివరించారు. అయితే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ఒక గంట ముందుగా చేరుకోవాలని ప్రశాంతవాతావరణంలో పరీక్షలు రాయాలని డిఇఓ విజయకుమారి సూచించారు. ఉదయం 8.30గంటల వరకు పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగ ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. పరీక్షా కేంద్రాలను ఒక రోజు ముందుగానే గుర్తించి నిర్ణీత సమయంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల లోపలికి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అనుమతి లేదని అన్నారు. అభ్యర్థులు (విద్యార్థులు) హాల్‌టికెట్స్, పరీక్షా ప్యాడ్ ఫెన్,పెన్సిల్, స్కేల్ వారి వెంట తీసుకవెళ్లటానికి అనుమతి ఉంటుందని డిఇఓ విజయకుమారి తెలిపారు. అయితే రెగ్యులర్ పరీక్షా కేంద్రాలు 229 ఉండగ, రెండు (2) ప్రైవేట్ పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ పరీక్షలకు రెగ్యులర్ విద్యార్థులు 46,834 హాజరు అవుతున్నట్లు తెలిపారు. వీరిలో బాలురు 24,034మంది, బాలికలు 22,800మంది ఉన్నట్లు తెలిపారు. ప్రైవేట్ విద్యార్థులు 572మంది పరీక్షలకు హాజ రు అవుతున్నట్లు ఆమె తెలిపారు. పరీక్షల కోసం 10ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నియామకం జరిగినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్షల నిర్వాహణలో అధికారులు, సిబ్బంది 2,769 మంది విధులకు హాజరు కానున్నట్లు ఆమె వివరించారు. జిల్లా వ్యాప్తంగ 896హైస్కూల్స్ నుంచి విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరు కావటం జరుగుతుందని డిఇఓ విజయకుమారి వివరించారు.

### మంచి ఫలితాలు సాధించటానికి ప్రత్యేక తరగతుల నిర్వాహణ

పదవతరగతి పరీక్షలు జరుగుతున్నా పాఠశాలల్లో ఖాళీ సమయంలో విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించటం జరుగుతుందని, పరీక్ష,పరీక్షలకు మధ్య సెలవులు ఉన్నా, ఆదివారం రోజు కూడ ప్రత్యేక తరగతుల నిర్వహించటం జరుగుతుందని డిఇఓ విజయకుమారి పేర్కొన్నారు. ప్రభుత్వ సూచనలు కూడ ఉన్నట్లు ఆమె తెలిపారు. గత నెల రోజుల నుంచి పదవతరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు పాఠశాలల్లో నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించేలా ప్రత్యేక తరగతులు నిర్వహించటం జరుగుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడ సహకరించాలని, విద్యార్థులపై వత్తిడి లేకుండ ప్రశాంత వాతావరణంలో పదవతరగతి పరీక్షలు రాసేలా చూడాలని డిఇఓ విజయకుమారి సూచించారు. విద్యార్థులపై గ్రేడింగ్ కోసం వత్తిడి చేయవద్దని, విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా ప్రశాంతంగ పరీక్షలు రాసేలా పేరెంట్స్ చూడాలని ఆమె కోరారు. విద్యార్థులు టెన్షన్స్ పడకుండ, ప్రమాద పరిస్థితితులకు వెళ్లకుండ పరీక్షా కేంద్రాలకు నిర్ణీత సమయానికి ఒక గంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులు కూడ చొరవ తీసుకోవాలని డిఇఓ విజయకుమారి సూచించారు.

# ఎమ్మెల్సీ కవిత అరెస్ట్.. రాజకీయ కుట్ర

### ఎమ్మెల్యే కాలె యాదయ్య



రోడ్డుపై నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాలె యాదయ్య,బీఆర్ఎస్ నాయకులు

**చేవెళ్ల,మార్చి 16 ప్రభాతవార్త :** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరెస్టుకు నిరసనగా చేవెళ్ల పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు కండువాలు ధరించి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ...కవిత అరెస్టు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమన్నారు. ప్రధాని మోడీ దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారన్నారు. బీజేపీ బెదిరింపులకు భయపడేది లేదన్నారు. బీఆర్ఎస్‌కు ఉద్యమాలు, అరెస్టులు కొత్తకాదన్నారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ ఆత్మస్థైర్యం దెబ్బదీయడానికి ప్రధాని మోడీ, సీఎం రేవంత్‌రెడ్డి కలిసి కుట్రచేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ దేశమొల్ల ఆంజనేయులు, కృష్ణరెడ్డి, వైస్ ఎంపిపి కర్నె శివప్రసాద్, నాయకులు నర్సింలు, చందు, నరేందర్‌గౌడ్,చంద్రశేఖర్, రామాగౌడ్, బూర్ల సాయినాథ్, శేరి రాజు, గిరిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌పై బీజేపీ,కాంగ్రెస్ కుట్రలు సాగనివ్వం

### మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

**కొడంగల్,మార్చి 16ప్రభాతవార్త** తెలంగాణా రాష్ట్రంలో బీఆర్ఎస్‌పై బీజేపీ,కాంగ్రెస్ పార్టీలు కుట్రలకు తెరలేపుతున్నాయని,అందులో భాగంగానే రాజకీయ కక్ష్యతోనే ఎమ్మెల్సీ కవితను అక్రమంగా అరెస్టు చేశారని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు.శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు ఎమ్మెల్సీ కవిత అరెస్టు అప్రజాస్వామికమని,అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం లేదని అన్నారు.సుప్రీం కోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగానే ఇలాంటి చర్యలకు పాల్పడడం రెండు పార్టీల కుతంత్రాలు బట్టబయలైనట్లు పేర్కొన్నారు. సరోన్నత న్యాయస్దానం ఆదేశాలు లేకుండా ఈడీ ఏ విధంగా అరెస్టు చేస్తుందని ప్రశ్నించారు.పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు ఒక రోజు ముందు అరెస్టుకు పాల్పడడంతోనే నరేంద్రమోదీ కుట్ర రాజకీయం తేటతెల్లమైందన్నారు. రెండు పార్టీలు రాజకీయ కుట్రలకు పాల్పడుతునా న్నయని,ఎన్నికల భయంతో ఈ విధమైన చర్యలకు పాల్పడినట్లు ఆరోపించారు.ఎమ్మెల్సీ కవితను భేషరతుగా విడుదల చేయాలని లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. సమావేశంలో దౌల్తాబాద్ వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్,మాజీ పీఏసీఎస్ అద్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి,సీనియర్ న్యాయవాది మధుసుదన్‌రెడ్డి,బీఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు దామోదర్‌రెడ్డి,కోట్ల యాదగిరి, మహేందర్‌రెడ్డి,గోవిందు,రహమత్‌ఖాన్,శ్రవణ్,నరేష్,నావాజోద్దిన్,భీములు,రాఘవేందర్‌రెడ్డి,కాశప్ప,నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



చంద్రారెడ్డి ఆధ్వర్యంలో శంషాబాద్‌లో ఆందోళన చేస్తున్న నాయకులు

### మోదీ దిష్టి బొమ్మ దహనం

**బోడుప్పల్, మార్చి 16 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడి అధికారులు చేసిన అరెస్ట్‌ను ఖండిస్తూ, పార్టీ అధిష్టానం పిలుపు మేరకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మేయర్ జక్క వెంకట్‌రెడ్డి అధ్వర్యంలో ప్రధాని మోడీకి వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ శ్రేణులు మోడీ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఎమ్మెల్సీ కవిత అనైతిక అరెస్ట్‌ను ఖండిస్తూ, కేంద్రంలోని మోడీ, రాష్ట్రంలోని కేడి కలిసి కట్టుగా బీఆర్ఎస్‌పై కుట్ర పన్నారని మేయర్ ఆరోపించారు. మోడీ వచ్చేముందు ఈడి వస్తుందని ఎద్దేవా చేసారు. గత ఎన్నికల ముందు బీజేపీ కాంగ్రెస్‌లు బీఆర్ఎస్‌పై కుట్రలు పన్నారని, ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల మళ్ళీ బీజేపీ కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై కుట్రలో భాగంగానే కవితను అరెస్ట్ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, బిఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### శంషాబాద్‌లో..

**శంషాబాద్, మార్చి 16, ప్రభాతవార్త** టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్ట్‌కు నిరసగా శనివారం శంషాబాద్ మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆందోళన చేపట్టారు. శంషాబాద్ మండలం టిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు కొడిగంటి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద పార్టీ నాయకులు కార్యకర్తలు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కుమ్మక్కై టిఆర్ఎస్ పార్టీ నాయకులపై అక్రమ కేసులు బానహిస్తున్నారని దీని కి నిరసనగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ఆదేశాల మేరకు శాంతియుత ఆందోళన చేపట్టినట్లు చంద్రారెడ్డి తెలిపారు. ఒక ఆడపడుచును అక్రమంగా అరెస్ట్ చేయడం ఈడీపేరుతో దాడులు నిర్వహించడం బిజెపికి మాత్రమే చెల్లిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దిద్యాల జయమ్మ శ్రీనివాస్ మున్సిపల్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, మండల పార్టీ సీనియర్ నాయకులు నీరటిరాజు ముదిరాజ్ డిసిసిబి డైరెక్టర్ బుర్కుంట సతీష్ హోనమల్ల శ్రీనివాస్ గుడాల కృష్ణగౌడ్ కొత్తయాదగిరి బండి శ్రీకాంత్ యాదవ్ మంచర్ల మోహన రావు, ప్రశాం త్‌రెడ్డి జీవై ప్రభాకర్ నీళ్ల శ్రీధర్ గౌడ్ హనుమంతు పొగా రు రాంగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



మోడి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న మేయర్ జక్క వెంకట్‌రెడ్డి తదితరులు

## ఫార్మాసిటీ పేరుతో భూములను లాక్కోవాలని చూస్తే ఊరుకునేది లేదు

### వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర నాయకులు వెంకట్‌రాములు




సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

**బొంరాస్‌పేట్,మార్చి16,ప్రభాతవార్త :** దుద్యాల్ మండల పరిధిలోని లగచర్ల, హకీంపేట్,పోలేపల్లి, పులిచెర్లతాండ గ్రామాలలో 1274 ఎకరాల వ్యవసాయ భూమిని ఫార్మాసిటీ పేరుతో ప్రభుత్వం రైతుల నుండి తీసుకునే ప్రయత్నాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలనివ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి వెంకట్‌రాములు డిమాండ్ చేశారు. హకీంపేట్ గ్రామంలో నిర్వసితులతో శనివారం సమావేశం ఏర్పాటు చేసి రైతులతో మాట్లాడడం జరిగింది.అభివృద్ధి పేరుతో రైతుల భూములు తీసుకోని రైతులకు అన్యాయం చేస్తే,హింసిస్తే ఉరుకునేదిలేదన్నారు. ఇప్పటికే అంతర్గతంగా భూముల సర్వే నిర్వహించి నాలుగు గ్రామాల శివార్లలో ప్రభుత్వం ఫార్మా కంపెనీ పెట్టాలని చూస్తుందన్నారు.భూసేకరణ చట్టం 2013ప్రకారం ఐవేట్ కంపెనీల కొరకు భూములు తీసుకోవాలంటే 80శాతం రైతుల ఆమోదం ఉంటేనే ఆ భూములను తీసుకోవాలని అన్నారు. గత ప్రభుత్వాలు అభివృద్ధి పేరుతో భూములను తీసుకోని అక్కడ ఎలాంటి కంపెనీలను ఏర్పాటు చేయకుండా భూ నిర్వసితులకు నష్టపరిహారం ఇవ్వకుండా తీవ్రిబ్బందులు కల్గించడం జరిగిందన్నారు.ఇక్కడి భూముల జోలికి వస్తే ఉరుకునేదిలేదని,ఆ భూముల జోలికి వెళ్ళమని జిల్లా కలెక్టర్ ద్వార ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు. వ్యవసా య కార్మికసంఘం జిల్లా కార్యదర్శి వెంకటయ్య,జీఐటీయూ జిల్లా ఉపాధ్యాక్షులు బుస్స చంద్రయ్య, గ్రామపెద్దలు మల్లికర్జున్,శివకుమార్, శ్రీనివాస్, వెంకటయ్య, బసప్ప,గోపాల్‌నాయక్, నర్సిములు పాల్గొన్నారు.

## వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో వంశీచంద్‌రెడ్డి విజయం ఖాయం

### మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి



మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే

**కొత్తూర్, మార్చి 16, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి తొలిసారిగా షాద్‌నగర్ నియోజకవర్గం వస్తున్న సందర్భంగా కొత్తూర్ పురపాలికలోని పేపర్‌స్పోర్ట్స్ రిసార్ట్స్ వద్ద స్థానిక వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... రాబోయే పదేళ్ల వరకు ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్‌రెడ్డే ఉంటారని, రాష్ట్రంలో సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ యువకులను పెద్ద ఎత్తున్న సమీకరిస్తున్నారని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో వంశీచంద్‌రెడ్డి గెలుపు ఖాయమన్నారు. మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి తనయుడు మిథున్‌రెడ్డి, జడ్పీటీసీ విశాలశ్రావణ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హరినాథ్‌రెడ్డి, జె.సుదర్శన్‌గౌడ్, వీరమోని దేవేందర్‌ముదిరాజ్, నరసింహ, జగన్, మాజీ సర్పంచ్ చిరసాయిలు, తుల్చారం నాయక్, నవీన్‌చారి, మ్యాదరి శ్రీనివాస్, మహేష్‌గౌడ్, చిలకమర్రి నరసింహ, మహేందర్, తేజేశ్వర్, రాంరెడ్డి, కొమ్ము కృష్ణ, చంద్రపాల్‌రెడ్డి, బాలునాయక్, ఆంజనే యులు నాయక్, లింగారెడ్డి ఆశోక్ ఉన్నారు.

## జాంభవంతుడి దేవాలయాన్ని ప్రభుత్వం నిర్మించాలి

సైఫాబాద్, మార్చి 16 ప్రభాతవార్త: జాంభవంతుని చరిత్రను నేటి యువతరానికి, భవిష్యత్తు తరాలకు తెలిసేలా ఉభయ తెలుగు రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని మాదిగ రాజ్యాధికార పోరాట సమితి (ఎంఆర్‌పిఎస్) కోరింది. ఈ మేరకు శనివారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమితి అధ్యక్షుడు తిమ్మన నవీన్‌రాజుమాదిగ మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో రెండు ఎకరాల భూమిని జాంభవంతుని దేవాలయానికి ప్రభుత్వం కేటాయించి నిర్మించాలని, అలాగే ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరు జిల్లాలో ఉన్న శ్రీకృష్ణుడు, జాంభవంతుడు దేవాలయాన్ని పునరుద్ధరించాలని, అయోధ్యలో శ్రీరామచంద్రుడి విగ్రహమంతా, జాంభవంతుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకోసం రెండు రాష్ట్రాల ప్రభుత్వాలకు, ప్రధాని నరేంద్రమోదీకి విజ్ఞప్తి చేస్తామన్నారు.

## నిరుద్యోగులకు ఉద్యోగాల కోసం వయో పరిమితిని 46 నుంచి 50 పెంచాలి

సైఫాబాద్, మార్చి 16 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసే అన్ని ఉద్యోగ నోటిఫికేషన్‌లకు వయోపరిమితిని 46 నుంచి 51కి పెంచాలని తెలంగాణ నిరుద్యోగుల సమితి కోరింది. గ్రూప్-1 పోటి పరీక్షతోపాటు ఇతర పోటీ పరీక్షల అర్హతకు ప్రస్తుతం ఉన్న 46 నుంచి 51 సంవత్సరాలకు పెంచాలని సమితి విజ్ఞప్తి చేసింది. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమితి సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, మంజుల, సి.హెచ్.వెంకటనారాయణ తదితరులు మాట్లాడుతూ ఈ సారికి ప్రభుత్వం వయోపరిమితిని పెంచి నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. 50 ఏళ్ళు నిండిన నిరుద్యోగులు రాష్ట్రంలో ఐదు లక్షల మందికిపైగా ఉన్నారని, సిఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించాలని విజ్ఞప్తి చేశారు.

## నాచారం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన రాచకొండ సిపి తరుణ్ జోషి



నాచారం, మార్చి 16 ప్రభాతవార్త: రాచకొండ కమీషనరేట్ పరిధిలోని నాచారం పోలీస్ స్టేషన్‌ను శనివారం రాచకొండ కమీషనర్ తరుణ్ జోషి సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. సంవత్సరాల తరబడి స్టేషన్ ఆవరణలో ఉన్న ద్విచక్రవాహనాల గురించి ఇన్స్‌పెక్టర్‌ను ప్రశ్నించారు. అదేవిదంగా స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని ఇన్స్‌పెక్టర్ నందీశ్వర్ రెడ్డి, ఎస్సైలను ఆదేశించారు. స్టేషన్‌లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ పద్మజా రెడ్డి, మల్కాజిగిరి ఏసీపి చక్రపాణి, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## కవితకు అరెస్టు సరైంది కాదు : గజ్జెల నాగేశ్




కవిత అరెస్టుకు నిరసనగా బోయిన్‌పల్లి డైమాండ్ పాయింట్ వద్ద నిరసన తెలుపుతున్న గజ్జెల నాగేశ్ తదితరులు

**కంటోన్మెంట్..** ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా శనివారం బోయిన్‌పల్లి డైమాండ్‌పాయింట్ చౌరస్తాలో బేవరేజెస్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేశ్ అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రంగ రవిందర్ గుప్త, ప్రభుగుప్త, జంగిలి రాజు, మురళీ యాదవ్, శ్యామ్, నాగేశ్ యాదవ్, శివ, నిత్య, యాదగిరి పాల్గొన్నారు.

## మాలలకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు హర్షణీయం

**మాలమహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య**



సమావేశంలో మాట్లాడుతున్న చెన్నయ్య, శ్రీధర్‌రావు తదితరులు

హైదరాబాద్, మార్చి 16,ప్రభాతవార్త: రాష్ట్రంలో వివిధ కులాల పేరుతో కార్పొరేషన్‌లు ఏర్పాటు చేయడాన్ని మాలమహానాడు స్వాగతిస్తుందని జాతీయ మాలమహానాడు అధ్యక్షులు జి.చెన్నయ్య అన్నారు. ఈమేరకు శనివారం బంజారాహిల్స్‌లోని పార్టీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాలలకోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించినందుకు సిఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ కార్పొరేషన్ ఏర్పాటు వల్ల బిసి,ఎస్సీ,ఎస్టీ కులాలు అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో మాల సంఘాల జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గోపోజు రమేష్, బూర్గుల వెంకటేశ్వర్లు, మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మన్నె శ్రీధర్‌రావు, గ్రేటర్ అధ్యక్షులు బైండ్ల శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగి ఆనందరావు, సిటీ వైస్ ప్రెసిడెంట్ గోకుల కళ్యాణ్, ఎల్లస్వామి, జట్టిగిరి కమల్, శ్రీకాంత్, రాకేష్, ఓబులేష్ పాల్గొన్నారు.



వాసవి క్లబ్ వనిత మహిళలను సన్మానిస్తున్న కార్పోరేటర్ కొంతం దీపిక

## ఓరియంటల్ ఇన్సూరెన్స్ ఉద్యోగుల సమస్యలను పరిష్కారించాలి




సమావేశంలో మాట్లాడుతున్న వై.సుధాకర్‌రావు

సైఫాబాద్, మార్చి 16 ప్రభాతవార్త: ఓరియంటల్ ఇన్సూరెన్స్ ఉద్యోగుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కారిం చాలని ఓరియంట్ ఇన్సూరెన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం డిమాండ్ చేసింది. లేని పక్షంలో ఉద్యోగులు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడతారని సమావేశం హెచ్చరించింది. శనివారం సైఫాబాద్‌లో జరిగిన సర్వసభ్య సమావేశంలో అసోసియేషన్ సెంట్రల్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ వై.సుధాకర్‌రావుస, ప్రధాన కార్యదర్శి విష్ణు అగర్వాల్, కోశాధికారి పంకజ్‌కుమార్ తదితరులు మాట్లాడుతూ ఉద్యోగులకు వేతన సవరణ అమలు చేయాలని, ఎన్‌పిఎస్‌ను రద్దు చేసి పాత పద్దతిలోనే పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఫ్యామిలీ పెన్షన్ అందరికి 30 శాతం వర్తింప జేయాలని, నాలుగు బీమా కంపెనీలను విలీనం చేసి ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బ్యాంకింగ్ రంగం, జీవిత బీమా, సాధారణ బీమా రంగాలలో కూడా ఇప్పటి వరకు ఉన్న వేతన సవరణలో సమానత్వం ఇకపైన కూడా అమలు చేయాలని కోరారు. ఉద్యోగులు తమ డిమాండ్ల సాధనకోసం ఆందోళనకు సిద్ధం కావాలని ఉండాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నాయకులు సచీంద్ర సిన్హా, చంద్రకళ, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి బిజెపి పథకాలు

**మాధవరం కాంతారావు**

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 16, ప్రభాతవార్త: మల్కాజగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని భారతీయ జనతా పార్టీ కూకట్‌పల్లి అసెంబ్లీ ఇంచార్జీ మాధవరం కాంతారావు పిలుపునిచ్చారు. శనివారం అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్‌రావు ఆధ్వర్యంలో బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా మల్కాజగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసెంబ్లీ ఇంచార్జీ మాధవరం కాంతారావు మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడుదల దాదాపు ఖరారైందని, ఇంటింటికి గడప గడపకు మోది సంక్షేమ పథకాలు, కమలం పువ్వు గుర్తును ప్రజల్లోకి చేరవేసేందుకు బిజెపి శ్రేణులు సిద్ధంగా ఉండాలని అన్నారు. నరేంద్రమోదీ నాయకత్వంలో బిజెపి మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని కాంతారావు ధీమా వ్యక్తం చేశారు. అ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్‌రావు, తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూర్యారావు, రాజేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి కోసం ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం సరైంది కాదు : మన్నెక్రిషాంక్



ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా జెబిఎస్ వద్ద ప్రధాని మోడీకి వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న బిఆర్ఎస్ నేత మన్నెక్రిషాంక్

**కంటోన్మెంట్..** రాజకీయ లబ్ధి కోసం, అధికార దుర్వినియోగం, కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి సర్వసాదారణ మైందని, తెలంగాణ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అరెస్టు చేయడం చట్ట విరుద్ధమని, న్యాయం కోసం పోరాడుతామని తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ మన్నెక్రిషాంక్ తెలిపారు. ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా శనివారం సికింద్రాబాద్ జెబిఎస్ వద్ద బిఆర్ఎస్ తలపెట్టిన నిరసన కార్యక్రమానికి క్రిషాంక్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. నల్ల జెండాలు చేతబూని బిజెపికి, ప్రధాని నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. సుప్రీం కోర్టులో కేసు కొనసాగుతుండగా అరెస్టు చేయడం సరైంది కాదన్నారు.

## నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభం



కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన డిప్యూటి మేయర్ ధనరాజ్‌యాదవ్

నిజాంపేట్, మార్చి 16, ప్రభాతవార్త : నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో 7వ డివిజన్ రెడ్డీస్ ఎవెన్యూ 1ఈ, ఆకృతి అపార్ట్‌మెంట్స్ వద్ద శనివారం రూ. 15 లక్షల వ్యయంతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను డిప్యూటి మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత పాటించాలన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, దశరథ్, ఇంజనీర్ అరుణ్, కాంట్రాక్టర్, స్థానిక వాసులు వారణాసి కిరణ్మై శివ, జీవన్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, నాగిరెడ్డి, సతీష్, గీత, రజిత, అనిల్, రాజేందర్, రామకృష్ణ, సురేష్, సుధాకర్‌రెడ్డి, విశ్వ, హారీష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## భయంకరమైన చట్టాల ఉల్లంఘనలు జరుగుతూనే ఉన్నాయి

**సుప్రీంకోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి**



చిక్కడపల్లి, మార్చి 16ప్రభాతవార్త: నేడున్న పరిస్థితుల్లో భయంకరమైన చట్టాల ఉల్లంఘనలు జరుగుతూనే ఉన్నాయని సుప్రీంకోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఎన్నుకున్న నాయకులు ఎవరి దగ్గర నుంచి విరాళాలు తీసుకున్నారో సమాచార హక్కుచట్టం(ఆర్‌టిఐ) ద్వారా సమాచారం తీసుకునే హక్కు కూడా నేడు లేని పరిస్థితి రావడం దారుణమని అన్నారు. రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్య దేశం మనదని, దేశంలో ఎన్నికలకు సంబంధించి పూర్తి ఖర్చు భరించాల్సిందేనని అన్నారు. శనివారం రాత్రి బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో 'స్వేచ్ఛాయుత-నిష్పాక్షిక ఎన్నికలు-ఎలక్టోరల్ బాండ్స్ స్కీం-పారదర్శకత' అంశంపై సెమినార్ జరిగింది.



లక్ష్మారెడ్డిని సత్కరిస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

## ఎమ్మెల్సీని కలిసిన ఎంపి అభ్యర్థి

దుండిగల్, మార్చి 16 ప్రభాతవార్త: మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్తి రాగిడి లక్ష్మారెడ్డి శనివారం మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ లక్ష్మారెడ్డిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. భారీ మెజార్టీతో మల్కాజిగిరి స్థానాన్ని కైవసం చేసుకోనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## రెండవరోజు కొనసాగిన ఆందోళన




ధర్నా చేస్తున్న జిఎల్‌సి కమ్యూనిటీవాసులు

దుండిగల్, మార్చి 16 ప్రభాతవార్త: దుండిగల్ మున్సిపాలిటీ పరిధి మల్లంపేటలోని లక్ష్మీశ్రీనివాస కన్‌స్ట్రక్షన్స్ వారి జిఎల్‌సి క్రైబ్స్ కమ్యూనిటీవాసులు చేపట్టిన ఆందోళన రెండవ రోజు కొనసాగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మీశ్రీనివాస కన్‌స్ట్రక్షన్స్ సంస్థ నిర్వాహకుల నిర్లక్ష్యం, మోసం కారణంగా 300 కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు. తమకు న్యాయబద్ధంగా అందించాల్సిన కనీస వసతులను ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలు సమయంలో సంస్థ పేర్కొన్నట్లుగా వసతులు కల్పిస్తే చాలని మేము అదనంగా ఏమి అడగడం లేదని తెలిపారు. తమకు న్యాయం జరిగే ఆందోళన కొనసాగిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కమ్యూనిటీవాసులు పాల్గొన్నారు.

## కల్యాణానికి శ్రీశైలంగౌడ్‌కు ఆహ్వానం



కొంపల్లి, మార్చి 16, ప్రభాతవార్త : కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని దూలపల్లి శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ సభ్యులు శనివారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈ నెల 18న జరగనున్న స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథి హాజరై, స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో దూలపల్లి బిజెపి నాయకులు రమేష్, అశోక్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్



చిక్కడపల్లి, మార్చి 16 ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే ముఠాగోపాల్ కుటుంబ సభ్యులతో కలిసి విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేవెంట బిఆర్ఎస్ మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, పార్టీ నేతలు శ్రీధర్‌చారి, శంకర్‌మూదిరాజ్, కరికె కిరణ్, చంద్రశేఖర్ తదితరులున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి అత్యధిక పార్లమెంట్ సీట్లు రావాలని అమ్మ వారిని వేడుకున్నట్లు ముఠాగోపాల్ వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు వివరించారు.

### చొల్లేటి రమేశ్‌ను అభినందించిన వినియోగదారుల హక్కుల పరిరక్షణ కమిటీ

కంటోన్మెంట్, మార్చి 16ప్రభాతవార్త: కంటోన్మెంట్ 5వ వార్డు వాసవి కాలనీ ప్రాంతానికి చెందిన వినియోగదారుల హక్కుల పరిరక్షణ కమిటీ అసెంబ్లీ అధ్యక్షుడు చొల్లేటి రమేశ్‌ను తెలంగాణ వినియోగదారుల హక్కుల తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీహరిబాబు అభినందించారు.

## మహిళా బిల్లులో బిసి మహిళలకు సబ్ కోటా కల్పించాలి

**రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్**



వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను సన్మానించిన ఆర్.కృష్ణయ్య, జస్టిస్ చంద్రయ్య

హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త: పార్లమెంట్‌లో పాసైన మహిళా బిల్లులో బిసి మహిళలకు సబ్‌కోటా కల్పించినప్పుడే ఆబిల్లుకు సార్థకత ఉంటుందని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈమేరకు శనివారం తెలంగాణ మహిళా జేఏసీ చైర్మన్ మట్టా జయంతిగౌడ్ ఆధ్వర్యంలో ఏపీ-తెలంగాణ మహిళలతో కలిసి మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. దీనికి ఆర్.కృష్ణయ్యతోపాటు, జస్టిస్ చంద్రయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇప్పటికే మహిళా బిల్లు రాజ్యసభ, లోక్‌సభలో ఆమోదం పొందిదని మహిళబిల్లు గురించి గొంతు చించుకుని మాట్లాడే రాజకీయ పార్టీల నాయకులు బిసి మహిళల గురించి, వారికి జరుగుతున్న అన్యాయాల గురించి, అత్యాచారాల గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. జనాభాలో సగభాగం ఉన్న బిసి మహిళలకు కోటా ఇవ్వకుండా మహిళ గురించి మాట్లాడటం తీవ్ర అన్యాయమన్నారు. ఈకార్యక్రమంలో బిసి సంక్షేమసంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, వేముల రామకృష్ణ, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ పోరాట యోధుడిని గెలిపించుకుందా : వడ్డేపల్లి రాజేశ్వరరావు




కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న బిజెపి శ్రేణులు

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 16, ప్రభాత వార్త : తెలంగాణ ఉద్యమ పోరాట యోధుడిని గెలిపించుకుందామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం కూకట్‌పల్లిలోని వడ్డేపల్లి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా మల్కాగిరి పార్లమెంట్ బిజెపి ఈటెల రాజేందర్‌తో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా ఈటెల రాజేందర్‌ని ప్రకటించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. కార్యకర్త స్థాయి నుంచి ఇక్కడిదాకా వచ్చిన ఘనత ఈటెల రాజేందర్‌కే దక్కుతుందని అన్నారు. ఈ రోజు వెలుబడబోయే ఎన్నికల నోటిఫికేషన్‌కు సంబంధించి ఈ రెండు నెలల పాటు ప్రతి ఒక్కరు ఈటెల రాజేందర్ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈసారి మల్కాజగిరి నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరవేద్దామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, మాధవరం కాంతారావు, నాయినేని సూర్య ప్రకాష్‌రావు, శ్రీకర్‌రావు, రాష్ట్ర, జిల్లా నాయకులు, వివిధ డివిజన్ అధ్యక్షులు, కార్యర్తలు పాల్గొన్నారు.

### ఇంటి పన్ను చెల్లించి అభివృద్ధికి సహకరించండి : పితాని శ్రీనివాసరావు

కొంపల్లి, మార్చి 16, ప్రభాతవార్త: సకాలంలో ఇంటి పన్నును చెల్లించి కాలనీ అభివృద్ధికి సహకరించాలని పితాని శ్రీనివాసరావు అన్నారు. శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ రాజీవ్ గృహకల్ప కాలనీలో పర్యటించి మదర్ థెరిస్సా రెసిడెన్సియల్ వెల్ఫేర్ అసోసియేషన్, నల్ల పోచమ్మ శివాలయం గుడి అధ్యక్షులు పితాని శ్రీనివాసరావు, ముంగండ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఇంటి పన్ను గురించి స్థానికులకు తెలియజేశారు. ప్రతీ ఒక్కరూ సకాలంలో ఇంటి పన్ను చెల్లించి కాలనీ అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. ఇంటి పన్ను కట్టించుకునేందుకు సంబంధిత అధికారులు మనదగ్గరికే వస్తున్నారని, వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లాభిశెట్టి నరేష్ గుప్త, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెడికల్ క్యాంపుకు విశేష స్పందన

నిజాంపేట్, మార్చి 16, ప్రభాతవార్త : నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ నిజాంపేట్ గ్రామంలో అతిపెద్ద కాలనీ అయిన భండారి లేఅవుట్ కాలనీలోని రోడ్ నెంబర 3 కమ్యూనిటీ హాల్‌లో శనివారం భండారి లేఅవుట్ సంక్షేమ సంఘం (బిఎల్ఎస్ఎస్), మానాబ్ సేవా ఎన్జీవో సహకారంతో యశోదా హాస్పిటల్స్ హైటెక్‌సిటీ సౌజన్యంతో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. కార్డియాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్స్, ఆప్తమాలజీ, డెంటల్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. సుమారుగా 300మంది కాలనీ మహిళలు పెద్దవారు పరీక్షలు చేపించుకున్నారు. వాసన్ కంటి కేర్ ద్వారా కంటి పరీక్షలు ప్రైమ్ రిహాబ్ సొల్యూషన్స్ ద్వారా చిన్న పిల్లలకు పెద్దలకు హియరింగ్ స్క్రీనింగ్ నిర్వహించారు.

### ప్రజలను చైతన్యం చేయడంలో డప్పురమేశ్ చేసిన కృషి మరువలేనిది

**ప్రముఖ సినీదర్శకులు బి.నర్సింగరావు**

చిక్కడపల్లి, మార్చి 16 ప్రభాతవార్త: తన ఆటపాట, డప్పు కళ ద్వారా ప్రజలను చైతన్యం చేయడంలో డప్పురమేశ్ చేసిన కృషి మరువలేనిదని ప్రముఖ సినీ దర్శకులు బి.నర్సింగరావు అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జననాట్యమండలి(జెఎన్ఎం) రమేశ్ మిత్రులు ఆధ్వర్యంలో డప్పురమేశ్ ద్వితీయ సంస్మరణ సభ జరిగిందది. ఈ సందర్భంగా డప్పురమేశ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం నర్సింగరావు మాట్లాడుతూ రాజ్యంపెట్టే హింసలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజల్లోకి తీసుకుపోయిన గొప్ప కళాకారుడు రమేశ్ అని అన్నారు. నేడు ఫాసీజం రోజురోజుకు పెరిగిపోతుందని, దానికి వ్యతింరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమం విరసం నేత ప్రొఫెసర్ సి.కాశీం, రచయిత జి.అనూరాధ, జెఎన్ఎం రమేశ్ మిత్రులు భూపాల్, మాభూమి సందయ, రాజనర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లోని ప్రతిభను ప్రోత్సహించాలి

రవీంద్రభారతి, మార్చి 16 ప్రభాతవార్త : ప్రతీ విద్యార్థిలోనూ ప్రతిభాపాటవాలు నిగుఢీకృతంగా ఉంటాయని, వాటిని వెలికితీసి, సానబట్టి వారి ప్రతిభను ప్రోత్సహిస్తే వారు అత్యున్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహణ కార్యదర్శి ఇ.రాములు అన్నారు. విఫోకస్ ఎడ్యుటెక్ సొల్యూషన్, హైదరాబాద్ ఆధ్వర్యంలో సంస్థ డైరెక్టర్ సిహెచ్.దామోదర్ నేతృత్వంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ప్రతీ సంవత్సరం యునైటెడ్ వరల్డ్ మ్యాథ్స్ ఒలంపియాడ్, అబాకస్ రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నామని, కంప్యూటర్ కోడింగ్, ఐఐటి ఫౌండేషన్, హ్యాండ్‌రైటింగ్ లలో ఎంతోమంది నిష్ణాతులు తమ సంస్థలో ఉన్నారని, వారితో అన్ని రాష్ట్రాల్లోని పాఠశాలలో ఆయా కోర్సుల శిక్షణ ఇస్తున్నట్లు, తద్వారా పిల్లలు పోటీలను సమర్థవంతంగా ఎదుర్కొని విజయం సాధిస్తున్నారని నిర్వాహకులు దామోదర్, నీహారిక, రాధాప్రసాద్‌లు వివరించారు.



చందానగర్‌లోని మహిళా దక్షతసమితి ఆధ్వర్యంలో సెల్ఫ్‌డిఫెన్స్ శిక్షణ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించిన డీఐజీ రీమా రాజేశ్వరీ

## రాజేంద్రనగర్ జాతీయ లోక్ అదాలత్‌లో 6220 కేసులు పరిష్కారం




లోక్ అదాలత్‌లో పాల్గొన్న రాజేంద్రనగర్ మండల న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్,11వ అదనపు న్యాయమూర్తి నీలిమ

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 16 ప్రభాతవార్త : రాజేంద్రనగర్‌లో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం శనివారం రాజేంద్రనగర్ మండల న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్,11వ అదనపు న్యాయమూర్తి నీలిమా ఆధ్వర్యంలో జరిగింది. లోక్ అదాలత్‌లో 6220 కేసుల పరిష్కారం అయ్యాయి. ఇందులో రాజీ పడిన కేసులు 177, అడ్మిషన్ కేసులు 317, డంకన్ డ్రైవ్ కేసులు 1935, ఇ-పెట్టి కేసులు 3503 కేసులు, విద్యుత్ చౌర్యం కేసులు 281లను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో 121 వ అదనపు న్యాయమూర్తి రాజ్ కిరణ్, 13వ న్యాయమూర్తి అంకిత్ సర్వ, స్పెషల్ కోర్టు న్యాయమూర్తి రవి కుమార్, ఎపిపిలు సీనయ్య, ప్రవీణ్ నాయక్, సంగీత, బార్ అసోసియేషన్ అధ్యక్షులు హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి రామకృష్ణగౌడ్, లోక్ అదాలత్ సభ్యులు వెంకట్ రెడ్డి, సుదర్శన్, సుధాకర్ రెడ్డి, సుజాత, వరప్రసాద్, శ్రీనివాసులు, కోర్టు సిబ్బంది వెంకట రంగారెడ్డి, నరేష్ గౌడ్, పలు పోలీస్ స్టేషన్లకు చెందిన పోలీస్ ఇన్‌స్పెక్టర్లు, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డిని కలిసిన నార్సింగి కౌన్సిలర్లు



చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డిని కలిసిన నార్సింగి మున్సిపల్ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు

నార్సింగి, మార్చి 16 ప్రభాతవార్త : చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డిని శనివారం నార్సింగి మున్సిపల్‌లోని పలువురు కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు ఆయన నివాసంలో కలిశారు. రాష్ట్రంలో మారుతున్న రాజకీయ ముఖచిత్రంతో ఆయా పార్టీలకు చెందిన చోటా, మోటా నాయకులు తమ బాస్‌లను అనుసరిస్తున్నారు. ఇటీవల రంజిత్‌రెడ్డి బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో కలుస్తున్నారన్న వార్తలు వస్తున్న నేపథ్యంలో నార్సింగి మున్సిపల్‌కు చెందిన కౌన్సిలర్లు జి.శివా రెడ్డి, పత్తి ప్రవీణ్, నాయకులు గోపాల గణేష్, ప్రేమ్, రఘు సంతోష్, మోహన్‌సింగ్‌లు ఆయనను కలిశారు. ఒకవేళ పార్టీ మారితే మీ వెంటే మేమూ వస్తాము, ఈ ఎంపి ఎన్నికల్లో మీరు ఏ పార్టీ నుంచి బరిలో నిలిచినా, మీ గెలుపు కోసం అహర్నిషలు మేమూ కష్టపడుతామని రంజిత్‌రెడ్డికి మాట ఇచ్చారు. అన్నా పిలిస్తే నేనున్నా అంటూ మా సమస్యల పట్ల సానుకూలంగా స్పందించే మీవంటి నాయకుడిని మేము వదులుకోమని, మీ వెన్నంటే మేముంటామని భరోసా ఇచ్చారు.


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆశీస్సులతో చల్లగా ఉండాలి

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కేశంపేట, మార్చి 16, ప్రభాతవార్త** శ్రీలక్ష్మినరసింహస్వామి ఆశీస్సులతో నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ ఆకాంక్షించారు. శనివారం కేశంపేట మండల పరిధిలోని బైర్కాన్‌పల్లిలో స్వయంభుగా వెలసిన శ్రీలక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తోపాటు మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.లీ సందర్భంగా బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న అతిధులను స్థానికులు ఆలయ సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మా నించారు. వేద మంత్రాల మధ్య వారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో ఆధ్యాత్మిక దైవభక్తి ఎంతో ప్రయోజనకరమని అన్నారు. మనలోని అహం స్వార్థం విడనా డినప్పుడే భగవంతుని సాక్షాత్కారం చేసుకోగలమని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ కేశంపేట మండల అధ్యక్షుడు గూడ వీరేశం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్ కేశంపేట మాజీ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి గరి యాదవ్ కరుణాకర్‌రెడ్డి రావుల పెంటయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపి ఏపి జితేందర్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరడం శుభ పరిణామం : జడ్పీటిసి


ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి తదితరులు

**కేశంపేట, మార్చి 16, ప్రభాతవార్త** ఎంతో రాజకీయ అనుభవం ఉన్న మాజీ ఎంపి ఏపి జితేందర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి రావడం ఎంతోశుభపరిణామమని జడ్పీటీసీ విశాల శ్రావణ్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికార ప్రతినిధి సలహాదారు ఏపి జితేందర్‌రెడ్డి మరియే ఏపీ మిథున్‌రెడ్డిలకు కాంగ్రెస్‌పార్టీలో చేరిన సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శనివారం ఘనస్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రవణ్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పిఎసిఎస్ చైర్మన్


శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**ధారూర్ , మార్చి 16, ప్రభాతవార్త** మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన ముదుపల్లి శ్రీనివాస్ ప్రమాదవశాత్తు శుక్రవారం విద్యుత్‌షాక్‌తో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పిఎసిఎస్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి శనివారం ఇంటికి వెళ్లి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారాఉ. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో శ్రీనివాస్ చిత్రపటానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీఈవో నరసింహులు, తాహెర్ హుస్సేన్ శేఖర్ మౌలానా తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**ధారూర్ , మార్చి 16, ప్రభాతవార్త** మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన ముద్దలపల్లి శ్రీనివాస్ విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. శనివారం విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ రూ.5000ల సాయం అందించారు. ఈకార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బిసి సెల్ ఉపాధ్యక్షుడు జోగు అనంతయ్య నగరం మాజీ సర్పంచ్ కిరణ్ కుమార్‌రెడ్డి ఉపసర్పంచ్ మంగలి వెంకటయ్య గడ్డలి నారాయణ ఏనుగుల శ్రీనివాస్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో ఉచిత వినికిడి పరీక్ష శిబిరం

**తాండూరు, మార్చి 16, ప్రభాతవార్త :** తాండూరులో నేడు ఉచిత వినికిడి, ఫిజియోథెరపీ పరీక్ష శిభిరం ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తాండూరు పట్టణం శాంతినగర్‌లోని శ్రీహరిహర క్లీనిక్‌లో ఆదివారం ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఉచిత వినికిడి, ఫిజియోథెరపీ చికిత్సలు నిర్వహించనున్నట్లు డాక్టర్ నరేష్, డాక్టర్ రమ్యరెడ్డిలు శనివారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ఇయర్ రింగ్ మిషన్‌లపై ప్రత్యేక డిస్కౌంట్ ఉంటుందని తెలిపారు. ఈ సదవకాశాన్ని తాండూరు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### పోషకాహార సమ్మిళితం పామ్‌ఆయిల్

పామాయిల్ ఒక వైవిధ్యమైన మరియు విస్తృతంగా ఉపయోగించే వంట నూనె.కలినరీ ఉపయోగాలకు మాత్రమే కాకుండా దానిలో సమృద్ధిగా ఉన్న పోషకాల కోసం కూడా గుర్తింపు పొందింది. మనం ఇష్టపడే వంటకాల రుచి మరియు ఆకృతిని మెరుగుపరచడమే కాకుండా పామాయిల్ మొత్తం శ్రేయస్సుకు చురుకుగా దోహదపడే పోషకాల యొక్క విలక్షణమైన మిశ్ర మాన్ని కలిగి ఉంది.

### ఆకట్టుకుంటుందంటున్న స్టేట్ వర్సెస్ మాల్టీ వ్వాస్కే

భారీ బడ్జెట్ సిమాటిక్ ఫాంటసీల నుంచి కఠినమైన వాస్తవిక నాటకాల వరకు నటుడు విక్రమ్ కొచ్చర్ విభిన్న సృజనాత్మక ప్రపంచాలను చూశారు. అతని ఇటీవలి చిత్రం డుంకీ విజయం సాధించినప్పటికీ పెద్ద సినిమా అవకాశాలు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ థియేటర్ పట్ల అతని ప్రేమ మాత్రం మారలేదు. గ్యారీ ఎర్ల్‌రాస్ అవార్డు గెలుచుకున్న కోర్ట్‌రమ్ డ్రామా మేటర్ ఆఫ్ ఇంటెంట్ అనుసరణ అయిన స్టేట్ వర్సెస్ మాల్టీ మ్వాస్కేలో తాను చేసిన క్యారెక్టర్ పట్ల అతను ప్రత్యేకంగా గర్వపడుతున్నాడు.

# ఎమ్మెల్సీ కవిత అరెస్టు అప్రజాస్వామికం

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, మార్చి 16 ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లాలోని వివిధ నియోజకవర్గాలలో బీఆర్ఎస్ రాష్ట్ర పిలుపు మేరకు ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా ధర్నాలు, రాస్తారోకోలు బీఆర్ఎస్ నాయకులు చేపట్టారు. ఆయా మండల కేంద్రాలలో రోడ్లపైకి వచ్చి నల్ల జెండాలతో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ప్రధానిమోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మోడీ కేడీ అంటూ పెద్ద పెట్టునలు చేస్తూ అక్రమ అరెస్టులను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఎలాంటి మచ్చలేకుండా ఎమ్మెల్సీ కవిత బయటకు వస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ అణిచివేత ధోంణిపై సుప్రీం కోర్టులో న్యాయ పోరాటం జరిగిందన్నారు. అదేవిధంగా మహేశ్వరం నియోజకవర్గంలో జరిగినటువంటి నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... కవిత అరెస్టు అప్రజాస్వామికం, అక్రమం, అనైతికమని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్,బీజేపీల రాజకీయ కుట్రలో భాగంగానే ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అరెస్ట్ చేసిందని ఆమె ఆరోపించారు.రాజకీయ దురుద్దేశంతో తమపై బురద జల్లాలని రాజకీయంగా దెబ్బతీయాలనే ఒక పథకం ప్రకారం కుట్రతో కవితను బీజేపి అరెస్ట్ చేయించిందని సబితాఇంద్రారెడ్డి ఆరోపించారు. ఈ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం పార్టీ మండల అధ్యక్షులు రాజునాయక్, కందు కూరు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జయేందర్‌ముదిరాజ్, మహేశ్వరం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పి.అంబయ్యయాదవ్, లక్ష్మీనర్సింహారెడ్డి, సురేందర్‌రెడ్డి, మనోహర్, కె.చంద్రయ్యముదిరాజ్,పాండు, నర్సింహాయాదవ్, రమేష్,నవీన్, కారకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


దిష్టిబొమ్మను దహనం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆనంద్ నాయకులు

### కవిత అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం : మాజీ ఎమ్మెల్యే

**ధారూర్, మార్చి 16, ప్రభాతవార్త** బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్ట్ ఖండిస్తు న్నామని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్య క్షుడు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనందర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టులో కేసు విచారణ జరుగుతున్నప్పుడు ఎలా అరెస్ట్ చేస్తారని ఆయన మండిపడ్డారు. రాజకీయ కుట్రలో భాగంగా కవితను అరెస్ట్ చేశారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ నిరం కుశ వైఖరి వీడాలని పార్టీ నాయకులు పెద్దఎత్తున నినాదాలు చేసి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్య క్రమంలో మం డల పార్టీ అధ్యక్షుడు రాజు నాయక్ మండల సీనియర్ నాయకులు వేణుగోపాల్‌రెడ్డి నాయకులు వెంకటయ్య కావాలి అంజయ్య రాములు చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

### కడ్తాల్‌లో..

**కడ్తాల్,మార్చి 16 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో అక్రమ అరెస్టుల పేరుతో ప్రజాస్వామ్యాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖూనీ చేస్తున్నాయని జడ్పీటిసిలు దశరథ్‌నాయక్, ఉప్పల్ వెంకటేష్‌లు అన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా కడ్తాల్ మండల కేంద్రంలోని భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి ధర్నా, రాస్తారోకోలు నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు తోడు దొంగల్లాగా వ్యవహరించి కల్వకుంట్ల కుటుంబాన్ని ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. అధికారం తమ చేతిలోకి రాగానే నిజాయి తీగా ఉన్న బిఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందుల పాలు చేస్తున్నారని అన్నారు. ఎవరు ఎన్ని ఇబ్బందులు పెట్టిన ఎన్ని అక్రమ కేసులు పెట్టిన తాము భయపడే ప్రసక్తే లేదని సూచించారు. పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్, వైస్ ఎంపిపి ఆనంద్, ఎంపిటిసి లచ్చిరాం, గోపాల్, ప్రియా రమేష్, మంజుల, చంద్రమౌళి, మాజీ జడ్పీటిసి నరసింహ, మాజీ సర్పంచ్‌లు లక్ష్మి నరసింహారెడ్డి, తులసిరామ్‌నాయక్, యాదయ్య, సులోచన, సాయిలు, మాజీ ఎంపిపి సువాలి పంతు, ఉపసర్పంచ్‌లు రామకృష్ణ, శారద, పాండు, రమణ, నాయకులు నరసింహ, జంగయ్య, చంద్రయ్య, పాండు, అంజి, కృష్ణ, శ్రీను, శ్రీకాంత్, రమేష్, మహేష్, జగన్, గణేష్, రాజు, గోపాల్, జైపాల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న బిఆర్ఎస్ నాయకులు


శ్రీ రామేశ్వర వీరాంజనేయ క్షేత్రం

## ఈనెల 18 నుండి శ్రీరామేశ్వర వీరాంజనేయ క్షేత్రంలో విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు

**కడ్తాల్,మార్చి 16 ప్రభాతవార్త :** మండల పరిధిలోని అన్మాస్‌పల్లి గ్రామ సమీపంలో ప్రకృతి రమణీయ కొండల మధ్య వెలసిన శ్రీ రామేశ్వర వీరాంజనేయ క్షేత్రంలో, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ వ్యవస్థాపకులు కార్పోలు లీలా లక్ష్మారెడ్డి దంపతుల సహకారంతో, నూతనంగా నిర్మాణం గావించుకున్న ఆలయంలో, ఈనెల 18 నుండి 20 వ తేదీ వరకు శ్రీరామ పట్టాభిషేకం, శివపార్వతులు, సరస్వతీదేవి, శ్రీచక్ర విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. తమిళనాడులోని మహాబలిపురం శిల్పుల పర్యవేక్షణలో శివపార్వతులు, సరస్వతిదేవి, శ్రీచక్ర విగ్రహాలను తయారు చేయించి ప్రాణ ప్రతిష్ట చేయనున్న విగ్రహాలకు ఈనెల 18న ఆలయంలో ప్రతిష్ఠించనున్నారు. అదేవిధంగా ఆలయం గిరిప్రదక్షిణ మార్గంలో వాల్మీకి, ధన్వంతరి, గణపతి తదితర విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ట చేయనున్నారు. ఉత్సవ వేడుకలకు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుము రేవంత్‌రెడ్డితో పాటు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎంపి రాములు, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, దేవాదాయశాఖ కమిషనర్ అనిల్‌కుమార్, జిల్లా కలెక్టర్ శశాంకతో పాటు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ శాఖల అధికారులు రానున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.


### ఉత్సవాలకు తరలిరానున్న మహామహులు

ఈనెల 18 నుండి 20 వరకు జరిగే ఆలయ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలకు శ్రీ గురుమదనానంద సరస్వతీ పీఠాధిపతులు మాధవానంద సరస్వతి స్వామి సరస్వతి అవధాన పీఠాధిపతి మాడ్గుల నాగఫణిశర్మ, సాంద్రనంద పీఠాధ్యక్షులు గౌరిభట్ల శ్రీనాథశర్మ, పతంజలి ఆశ్రమం సాధ్వి నిర్మలానంద భారతి మాతాజీ, తెలుగుశాఖ అధ్యక్షులు ఉస్మానియా విశ్వవిద్యాలయం సాగి కమలాకరశకర్మ, ప్రముఖ జ్యోతిష్య శాస్త్రవేత్త జాలా సోమనాథశాస్త్రి, మలయాళ స్వామి, ఆశ్రమాధిపతులు పరమాత్మనందగిరి స్వామి, ప్రవచనకర్త ఆచార్య కసిరెడ్డి నారాయణరెడ్డి, వేదగిరి సంస్థాపక చార్యులు మర్రి కృష్ణారెడ్డి, భక్తి టివి బ్రహ్మశ్రీ కాకునూరి సూర్యనారాయణ, ప్రముఖ సినీ నటులు సుమన్ తదితరులు హాజరు కానున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రతిష్టాపన ఉత్సవాలను జయప్రదం చేయాలని భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ నిర్వాహకులు పేర్కొంటున్నారు.

## ఘట్‌కేసర్ గురుకుల్ విద్యాసంస్థ అభివృద్ధికి నిధులు

### -రూ.1.50 కోట్లతో తరగతుల నిర్మాణం చేయాలి

**ఘట్‌కేసర్, మార్చి 16, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లోని గురుకుల్ విద్యాసంస్థలో తరగతి గదుల నిర్మాణానికి రూ.1.50 కోట్లు మంజూరు కావడంతో అధికారపార్టీ నేతలు శనివారం గురుకుల్‌ను సందర్శించారు. గురుకుల్ పాఠశాల, జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవసరమైన తరగతి గదులు లేకపోవడంతో చెట్ల కింద టీచర్లు విద్యాబోధన చేస్తున్నారని సమస్యలు పరిష్కరించేందుకు నిధులు కేటాయించాలని మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ ద్వారా జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్‌బా బుకు ప్రతిపాదించగా ఎస్‌డిఎఫ్ నిధులు రూ.1.50 కోట్లు మంజూరు చేశారు. ఈమేరకు గురుకుల్‌లో తరగతి గదుల నిర్మాణం చేయాల్సిన స్థలాన్ని అధికారపార్టీ నేతలు పరిశీలించారు. మేడ్చల్ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్‌లు గురుకుల్‌లో విద్యార్థులు, టీచర్లతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థను బ లోపేతం చేసేందుకు అవసరమైన నిధులు కేటాయిస్తుందని వారు తెలిపారు. కోటిన్నర నిధులు గురుకుల్‌కు కేటాయించడం పట్ల స్థానిక నాయకులు జిల్లా ఇ ంచార్జ్ మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో గురుకుల్ కరస్పాండెంట్ రవీందర్‌రెడ్డి, ప్రిన్సిపల్ రజిని, మాజీ సర్పంచులు అబ్బసాని యాదగిరియాదవ్, మెడబొయిన వెంకటేశ్, కౌన్సిలర్లు బర్ల శశికళ, కడుపొల్ల మల్లేశ్, కుతాడి రవీందర్, మాజీ ఎంపిటిసి సగ్గు అనిత, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, వరి ంంగ్ ప్రెసిడెంట్లు చిల్కూరి మచ్చేందర్‌రెడ్డి, బొక్క సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ, మాజీ వార్డుసభ్యులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, బర్ల దేవేందర్, రహిముద్దీన్, కొరుబోతు నాగరాజు, నానావత్ సురేశ్‌నాయక్, బొంత వెంకటేశ్, మున్సిపల్ ఉపాధ్యక్షులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, వాజిత్, మైనారిటీ అధ్యక్షులు ఫారూఖ్, యూత్ కాంగ్రెస్ మేడ్చల్ ప్రధానకార్యదర్శి కొమ్మిడి శివప్రదీప్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, కోశాధికారి శశిధరణ్, నాయకులు పొన్నయ్యయాదవ్, సిరాజుద్దిన్, నాగభూషణం, వీరేందర్, సార శ్రీనివాస్‌గౌడ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.


సమస్యలు తెలుసుకుంటున్న సుధీర్‌రెడ్డి, వజ్రేశ్‌యాదవ్, మహేశ్‌గౌడ్


శివరాంను పరామర్శిస్తున్న మహిపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి

### మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన కాంగ్రెస్ యువనాయకులు

**పెద్దేముల్, మార్చి 16,ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలం పాషపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు,మాజీ సర్పంచ్ శివరాంను మండల కాంగ్రెస్ యువనాయకులు పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురైన మాజీ సర్పంచ్ శివరాం హైద్రాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు, దీంతో శనివారం మండల యువనాయకులు రుద్రారం మహిపాల్‌రెడ్డి, మంబాపూర్ ఎస్.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు శివరాంనుపరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని కాంగ్రెస్ పార్టీ తరపున తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు.

## ఎమ్మెల్సీ కవిత అరెస్ట్‌ను వ్యతిరేకిస్తూ మేడ్చల్ జాతీయ రహదారిపై నిరసన


జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేస్తున్న టిఆర్ఎస్ నాయకులు

**మేడ్చల్, మార్చి 16,ప్రభాతవార్త:** రాజకీయ కుట్రలో భాగంగానే ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేశారని బిఆర్ఎస్‌పార్టీ నాయకులు కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కవిత అరెస్టుకు నిరసనగా శనివారం మేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ రహదారిపై మేడ్చల్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దయానంద్ యాదవ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్‌నాయకులు జాతీయ రహదారిపై బైటాయించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్‌పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టు అప్రజాస్వామికమైన, అనైతికమని తీవ్రంగా ఖండించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడుతుందని మండిపడ్డారు. జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేస్తున్న బిఆర్ఎస్‌పార్టీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, మేడ్చల్ మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు దయానంద్ యాదవ్ ప్రధాన కార్యదర్శి సుదర్శన్ వైస్ ప్రెసిడెంట్ రఘుపతి నాయకులు రాజమల్లారెడ్డి, ముద్దుల శ్రీనివాస్‌రెడ్డి భాగ్యరెడ్డి విష్ణు చారి మేడ్చల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్‌పార్టీ పార్టీ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్ కౌన్సిలర్లు ఎంపిటిసిలు మాజీ సర్పంచ్‌లు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు.

### ఎర్రవల్లి శ్రీనివాస్‌రెడ్డి ప్రథమ వర్ధంతి, విగ్రహావిష్కరణ



**మేడ్చల్, మార్చి 16,ప్రభాతవార్త:** మేడ్చల్ నియోజకవర్గం మేడ్చల్ మండలం డబిల్‌పూర్‌లో రాష్ట్ర సీనియర్ నాయకులు కీ.శే.ఎర్రవల్లి శ్రీనివాస్‌రెడ్డి ప్రథమ వర్ధంతి మరియు విగ్రహావిష్కరణలో పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌చార్జి, టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేశ్‌యాదవ్, టిపిసిసి మాజీ ఉపాధ్యక్షుడు ఉద్దమర్రి నరసింహారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్‌రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో రేవంత్ మిత్రమండలి సభ్యులు

## ముఖ్యమంత్రి కలిసిన రేవంత్‌మిత్ర మండలి

**ఆమనగల్లు, మార్చి 16 ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గం చెందిన రేవంత్‌రెడ్డి మిత్రమండలి సభ్యులు శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. నియోజకవర్గ పరిధిలోని కడ్తాల్ గ్రామానికి చెందిన ఆసీఫ్‌అలీ, ఆమనగల్లుకు చెందిన లింగంపల్లి ఆనంద్‌కుమార్‌తో పాటు పలువురు సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించి 100 రోజుల్లో పూర్తి చేసుకున్న సందర్భంగా రేవంత్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్‌రెడ్డి పాలన ప్రజల మన్ననలను పొందుతుందని, కాంగ్రెస్ సర్కార్ అమలు చేస్తున్న గ్యారెంటీ స్కీం పథకాలు ప్రజల నుంచి కితాబు పొందుతున్నాయని వారు హర్షం వ్యక్తం చేశారు.

## ఎన్నికల నిబంధనలను పకడ్బంధీగా అమలు చేయాలి : కలెక్టర్


నోడల్ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ కె.శశాంక

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, మార్చి 16 ప్రభాతవార్త :** ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.శశాంక నోడల్ అదికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం 3 గంటలకు భారత ఎన్నికల సంఘం సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ శశాంక వివిధ విభాగాల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా క్షేత్రస్థాయిలో అమలు చేయాయలని 24,48,72 గంటలలో నిబంధనల మేరకు ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్, ప్రైవేటు స్థలాలలో పోస్టర్లు,బ్యానర్లు, ఫ్లెక్సీలు, అడ్వర్టయిజ్మెంట్,కటౌట్స్ తొలగించాలని ఆదేశించారు. 1950 ద్వారా, కంట్రోల్ రూమ్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాలని అదేవిధంగా సి విజిల్ యాప్ ఫిర్యాదులను వంద నిమిషాలలో పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఎం.సి.సి టీములు క్షేత్రస్థాయిలో నిబంధనలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు ప్రతిమాసింగ్, నోడల్ అధికారులు,కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు ఉచితంగా పరీక్షల ప్యాడ్స్ పంపిణీ


.లక్ష్మాపూర్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవతరగతి విద్యార్థులకు ఉచితంగ పరీక్షల ప్యాడ్స్‌ను అందజేసిన దృశ్యం

**శామీర్‌పేట, మార్చి 16, ప్రభాతవార్త**

లక్ష్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగ పరీక్షల ప్యాడ్స్‌ను దాత ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సిఇఓ మల్కయశస్వి అందజేశారు. శనివారం ఉదయం మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవతరగతి విద్యార్థులకు గ్రామంలో వారు ఉచితంగ పరీక్షల ప్యాడ్స్‌ను అందజేశారు. పల్లవి ఫౌండేషన్ ఆద్వర్యంలో లక్ష్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వాటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగ యశస్వి మాట్లాడుతూ విద్యార్థి దశ కీలకమని వారిని విద్యాపరంగ ప్రోత్సహించటానికి తమ వంతుగ సేవా కార్యక్రమంగ టెన్త్ విద్యార్థులకు ఉచితంగ ప్యాడ్స్ పంపిణీ చేశామన్నారు. విద్యార్థులు కష్టపడి చదవాలని, లక్ష్యాన్ని సాధించాలన్నారు. పరీక్షల ఒత్తిడికి గురికాకుండ ప్రణాళికలతో ముందుకు సాగాలన్నారు. సమాజ అభివృద్ధి కోసం తమ వంతు సహకారం అందిస్తున్నామన్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూత నందిస్తున్నామన్నారు. విద్యార్థులకు స్టేషనరీ సామాగ్రిని అందజేయటం జరిగిందన్నారు. తన తండ్రి మల్క కొమురయ్య స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. దీనిలో ఆయనతో పాటు పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పరీక్షల సామాగ్రి అందజేసిన దృశ్యం

## విద్యార్థులకు ప్యాడ్లు,పెన్నులు పంపిణీ

**యాచారం మార్చి16,ప్రభాతవార్త :** యాచారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు గ్రామ యువకులు విప్లవ్ కుమార్,శివలు పరీక్ష ప్యాడ్లు,పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా యువజన సంఘం నాయకులు కంబాలపల్లి విప్లవ కుమార్,శివ మాట్లాడుతూ...విద్యార్థులు బాధ్యత పరీక్ష రాయండి భయంతో కాదుని తెలియజేశారు.విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని కష్టపడి చదవి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు.పదవ తగతరి పరీక్షల్లో అత్యున్నత మార్కులు సాధించి పాఠశాలకి గ్రామానికి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో హెచ్.ఎం,ఉపాధ్యాయులు,గ్రామ యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు 123వ జయంతి



పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

**యాచారం మార్చి16,ప్రభాతవార్త :** యాచారం మండల కేంద్రంలో వాసవి క్లబ్ ఇంటర్నేషల్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి ఉత్సవాలు ఘనంగా శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారి చిగ్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ మండల అధ్యక్షుడు పొద్దుటూరి సురేందర్ గుప్తా,ప్రధాన కార్యదర్శి విషం శెట్టి సంతోష్ గుప్తా,కుచం శివశంకర్ గుప్తా,తడకమళ్ల లక్ష్మణ్ గుప్తా,నవీన్ గుప్తా,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు పేదలకు వరం



సమావేశంలో మాట్లాడున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

**యాచారం మార్చి16,ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారంటీలు పేదలకు వరంగా మారాయని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ వేదిరే సికిందర్ రెడ్డి,మండల ప్రెసిడెంట్ ఎర్రుల వెంకటేష్ పేర్కొన్నారు.శనివారం మంచాల మంల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారమే 100 రోజులలో ఆరు గ్యారంటీలు అమలు చేయడం జరుగుతందని తెలిపారు.ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్,రూ.500లకే సిలిండర్,ఉద్యోగాలు ఇవ్వడం ప్రతి ఒక్కరి ఇంట్లో కాంగ్రెస్ ప్రభుత్వం వెలుగుల నింపుతుందని కొనియాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 14 ఎంపి స్థానాలు గెలువబోతుందన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచాల మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రావుల నాగరాజ్, మండల ప్రధానా కార్యదరినశ బుడిగల పరమేష్,యువజన కాంగ్రెస్ కార్యదర్శి నరేందర్ రెడ్డి,యువజన నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## అలియాబాద్‌లో సిసి రోడ్డు నిర్మాణ పనులకు ముహూర్తం



అలియాబాద్‌లో సిసి రోడ్డు నిర్మాణ పనులకు ముహూర్తం చేసిన శామీర్‌పేట మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య,పాల్గొన్న ఎంపిటిసి సగ్గు శ్రీనివాస్‌యాదవ్, తదితరులు

**శామీర్‌పేట, మార్చి 16, ప్రభాతవార్త**

అలియాబాద్ గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శామీర్‌పేట మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య ముహూర్తం చేశారు. శనివారం ఉదయం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామంలో మండల ఎంపిటిసి నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు జడ్పీటిసి ఎం.అనితలాలయ్య విచ్చేసి భూమి పూజ చేసి ముహూర్తం చేశారు. జి.లక్ష్మయ్య ఇంటి నుంచి ఎ.నాగేశ్ ఇంటి వరకు సిసి రోడ్డు పనులు చేపట్టటానికి శ్రీకారం చుట్టారు. దీనిలో గ్రామ ఎంపిటిసి సభ్యుడు సగ్గు శ్రీనివాస్ యాదవ్, మాజీ వార్డుసభ్యులు కనకల లింగం, నాయకులు ఎం.సంజీవరెడ్డి, జి.కుమార్, జి.రమేశ్, బి.నాగరాజు, నరేశ్‌గౌడ్, పలువురు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రాధమిక పాఠశాల భవనంకు మహర్దశ

అలియాబాద్ గ్రామంలో నాటి గతంలో పనిచేసిన కలెక్టర్ ఎంవి రెడ్డి ముందు సుమారు 120మంది విద్యార్థులు చెట్ల కింద కూర్చుని చదువుకుంటున్నారని ఎంపిటిసిగా ప్రశ్నించినందుకు జడ్పీటిసి ఎం.అనితలాలయ్య స్పందించి మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి దృష్టికి తీసుకవెళ్లగ దాతగ శ్రీచైతన్య యాజమాన్యం సహకారంతో సుమారు 65లక్షల రూపాయలతో ప్రాధమిక పాఠశాల భవనాన్ని నిర్మించటం జరిగిందని, సందర్శించిన జడ్పీటిసి ఎం.అనితలాలయ్యను,ఎంపిటిసి సగ్గు శ్రీనివాస్‌యాదవ్‌ను ప్రధానోపాద్యాయురాలు సన్మానించి అభినందనలు తెలియజేశారు. శ్రీచైతన్య యాజమాన్యంకు, ఎమ్మెల్యే మల్లారెడ్డికి, జడ్పీటిసి ఎం.అనితలాలయ్యకు పేరెంట్స్ కమిటీ చైర్మన్ కుంట మల్లేశ్, గ్రామ ఎంపిటిసి సభ్యులు సగ్గు శ్రీనివాస్‌యాదవ్ దన్యవాదాలు తెలిపారు. తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం తనవంతుగా కృషి చేసినట్లు సహకరించిన అందరికి ఆయన దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



స్వయం పరిపాలన దినోత్సంలో పాల్గొన్న ఉపాధ్యాయులు,విద్యార్థులు

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**దౌల్తాబాద్,మార్చి 16,ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలంలో నెంబర్‌వన్ స్కూల్‌గా పేరొందిన గోకఫస్లవాద్ గ్రామంలోని పైనీయర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో శనివారంరోజు విద్యార్థులు ఉపాధ్యాయులై స్వయం పరిపాలన దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు.విద్యార్థులు ఉపాధ్యాయులగా ప్రత్యేకంగా తయారై పాఠశాలకు వచ్చారు.అనంతరం తోటి విద్యార్థులకు పాఠ్యంశాలను బోదించి,ఉపాధ్యాయులు తమకు పాఠ్యంశాలు చెప్పేందుకు ఎంత కష్టపడుతున్నరనే విషయం తెలుసుకున్నారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులైన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జయరాసు,కరస్పాండెంట్ విరేశం,డైరెక్టర్ సుధాకర్‌లు మాట్లాడుతూ...విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని తల్లిదండ్రులకు,పాఠశాలకు మంచి పేరు తీసుకురావడంతో పాటు మంచి ఉద్యోగాలు పొంది ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు.జిల్లా కలెక్టర్‌గా ఎం.డి అబ్బూబక్కార్,జిల్లా విద్యాదికారిగా నీరజ్,మండల విద్యాదికారిగా బాలజి,ప్రిన్సిపల్‌గా గౌతమ్‌తో పాటు 50 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహారించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగధీష్,రాస్‌కమల్,రంజీత్,శ్రీనివాస్, నర్సింలు,శ్వేత, మోహన, మంజుల,నజీమ, మౌనిక,మాధవి,మానస, మహమూద,జ్యోతి, మమత, మనీష, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## నాగారంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా



నాగారం మున్సిపాలిటీలో వివిధ వార్డులలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర,మార్చి16,ప్రభాతవార్త:** నాగారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు బౌద్ధనగర్ కాలనీలో మున్సిపల్ నిధులు 5 లక్షలతో పార్క్ ప్రహరీగోడ ప్రారంభోత్సవం,18వ వార్డులో ఓల్డ్ విలేజ్‌లో 3 లక్షలతో సీసీ రోడ్డు,13వ వార్డు అరవిందనగర్ కాలనీలో 13.30 లక్షలతో సీసీ రోడ్డు,ఓల్డ్ విలేజ్‌లో 3 లక్షలతో చేపడుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం చైర్మన్ మాట్లాడుతూ నాగారం మున్సిపాలిటీని ఎమ్మెల్యే మల్లారెడ్డి సహకారంతో కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.మేడ్చల్ జిల్లాలోనే నాగారం మున్సిపాలిటీని నంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతానన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్,కౌన్సిలర్లు సుర్వి శ్రీనివాస్‌గౌడ్,పంగ హరిబాబు,అన్నంరాజు లావణ్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బంధీగా అమలు చేయాలి



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న శ్రీనునాయక్

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 16,(ప్రభాతవార్త):** కేంద్ర ప్రభుత్వం జాతీయా గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందిగా అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ ఇంచార్జీ శ్రీను నాయక్ అన్నారు. శనివారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని లాల్‌పహాడ్ జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధి కూలీలతో మాట్లాడారు. ఉపాధి కూలీలకు సంవత్సరంలో 200ల పని దినాలు కల్పించాలని అన్నారు. రోజుకు రూ. 800ల కూలీ చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అంజనేయులు, వెంకటేష్, గోపాల్, శ్రీను, చంద్రశేఖర్, చెన్నయ్య, యాదయ్య, బాబయ్య, కృష్ణకుమార్, యాదమ్మ, వసంత, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**విశ్రాంత న్యాయమూర్తి సాంబ శివరావు**



కేసులను పరిష్కరిస్తున్న విశ్రాంత న్యాయమూర్తి సాంబ శివరావు

**చేవెళ్ల,మార్చి 16 ప్రభాతవార్త :** వాహనదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని విశ్రాంత న్యాయమూర్తి సాంబ శివరావు అనాన్నరు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని మున్సిఫ్ కోర్టు ఆవరణలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. మొత్తం 415 డ్రంక్ డ్రైవ్ కేసులకు గాను రూ.9,87,500లు జరిమాన విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించని వాహనదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ వెంకటేషం, ట్రాఫిక్ ఎస్ఐ విఠల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతకు పుట్టినిల్లు భారతదేశం

**కేంద్రసహాయ మంత్రికిషన్‌రెడ్డి**

**నందిగామ,మార్చి 16 ప్రభాతవార్త :** భారతదేశం ఆధ్యాత్మికతకు పుట్టినిల్లు అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి జి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం నందిగామ మండలం కన్హాశాంతి వనంలో జరిగిన ప్రపంచ ఆధ్యాత్మిక మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపచం మొత్తం ఆరోగ్యం మరియు యోగకోసం భారతదేశం వైపుచూస్తుందన్నారు. భారతదేశం విదేశీ దండయాత్రలను చూసింది మనకు సాంఘిక దురాచారాలకు వ్యతిరేఖంగా పోరాడే తత్వవేత్తలు ఉన్నారు. శంకరాచార్య, రామకృష్ణ పరమహంస వివేకానంద మొదలైన వారు మేధావులు పుట్టిన గడ్డ భారతదేశం కావడం గర్వకారణం.



## జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షునిగా బంటు జ్ఞానేశ్వర్

**మొయినాబాద్, మార్చి 16 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షునిగా బంటు జ్ఞానేశ్వర్‌ను నియమించారు. మొయినాబాద్ మండలంలోని నాగిరెడ్డి గూడ గ్రామానికి చెందిన బంటు జ్ఞానేశ్వర్ బిజెపిలో ఎంతో కీలకంగా పని చేస్తున్న విషయాన్ని గుర్తించి పార్టీ రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షునిగా నియమించిందని తెలిపారు. ఇం తకు ముందు జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షునిగా సేవలందించారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ పని చేసే కార్యకర్తలకు బిజెపి ఎల్లప్పుడు అండగా ఉంటుందని, తగిన గుర్తింపు ఇస్తుం దని తెలిపారు. తనకు జిల్లా బాధ్యతలు అప్పగించినందుకు ఆయన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మండల బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బంటు జ్ఞానేశ్వర్

## చేవెళ్ల లోక్‌సభ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డి**





సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గం అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**మొయినాబాద్, మార్చి 16 ప్రభాతవార్త:** చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గంలో బిజెపి గెలుపే లక్ష్యంగా పని చేయాలని బిజెపి చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గం అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మొయినాబాద్‌లోని కంజర్ల కన్వెన్షన్ సెంటర్‌లో బిజెపి సీనియర్ నాయకులతో శనివారం నాడు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ గెలుపు కోసం యువత, ఏబివిపి కార్యకర్తల సేవలు అవసరమవుతాయని అన్నారు. సీనియర్ నాయకులతో సమన్వయం చేసుకుని కింది స్థాయిలో బిజెపి బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఇంతకు ముందు గెలుస్తామా..? లేదా..? అనే సందేహం ఉండేదని, ఇప్పుడు అది లేదని అన్నారు. అందరం కలిసి కట్టుగా పని చేస్తే విజయం మనదేనని అన్నారు. మోడీ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ఇక బాధ్యత మొత్తం బూత్ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలపైనే ఉంటుందని అన్నారు. తాను తిరిగినట్లు ఏ ఎంపి కూడా తిరగలేదని, కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులే దొరకడం లేదని, పక్క పార్టీలవైపు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు రెడ్డి, పూర్వ అధ్యక్షుడు మల్లారెడ్డి, పార్లమెంటు కన్వీనర్ మల్లారెడ్డి, ఒబిసి జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొలన్ శంకర్‌రెడ్డి, కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి, డాక్టర్ ప్రేమ్‌రాజ్, కందారి జంగయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు బుచ్చిరెడ్డి, సుచరితరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్‌రెడ్డి, శ్రీధర్, ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకులు డివిజన్ అధ్యక్షుడు, అసెంబ్లీ కన్వీనర్లు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధ్యం



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సురేందర్‌రెడ్డి

**షాబాద్, మార్చి 16, ప్రభాతవార్త :** ప్రజలకు అనుగుణంగా గ్రామంలో మౌళిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు టీపీసీసీ కార్యదర్శి పీసరి సురేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని కేశవగూడ గ్రామంలో ఎస్ఆర్ఈజీఎస్ నిధులు రూ.5లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వంతోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామంలో సీసీ రోడ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు రవీందర్, చెన్నయ్య, నర్సింలు, సత్తయ్య తదితరులు ఉన్నారు.

## ఉప రాష్ట్రపతికి ఘనస్వాగతం పలికిన గవర్నర్



ఉపరాష్ట్రపతికి ఘనస్వాగతం పలుకుతున్న గవర్నర్, మంత్రులు, కలెక్టర్ తదితరులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, మార్చి 16 ప్రభాతవార్త :** హైదారాబాద్ పర్యటనకు హాజరైన భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ఖర్ , ఉపరాష్ట్రపతి సతీమణి సుదేష్ ధన్ఖర్‌లకు ఘనస్వాగతం పలికారు. రాష్ట్ర రాజధాని నగరంలోని ఏర్పాటు చేసిన ప్రపంచ ఆధ్యాత్మిక సమ్మేళనంలో పాల్గొనేందుకు ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ఖర్,ఆయన సతీమణి సుదేష్ ధన్ఖర్‌లు ప్రత్యేక విమానంలో శనివారం శంషాబాద్‌లోని జాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. ఎయిర్ పోర్టు వద్ద ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ఖర్,ఉపరాష్ట్రపతి సతీమణి సుదేష్ ధన్ఖర్‌లకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరాజన్, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి, ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు,రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక తదితరులు రాష్ట్రపతికి సాదర స్వాగతం పలికారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ ప్రత్యేక కాన్వాయ్‌లో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ఖర్,ఉపరాష్ట్రపతి సతీమణి సుదేష్ ధన్ఖర్ రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం చేగూరులోని కన్హాశాంతి వనం వేదికగా నిర్వహిస్తున్నా ప్రపంచ అధ్యాత్మిక సమ్మేళన కార్యక్రమంలో పాల్గొనేందుకు బయలుదేరి వెళ్లారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ఖర్,ఉపచేగూర్‌లోని కన్హాశాంతి వనం చేరుకుని ఆధ్మాతిక సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎమున్సిపల్ చైర్‌పర్సన్‌పై కౌన్సిలర్ల అవిశ్వాసం

**-జిల్లా కలెక్టర్‌కు 12 మంది కౌన్సిలర్లు నోటీసు అందజేత**

**-సొంతపార్టీ కౌన్సిలర్లతో పదవికి గండం**

**ఘట్‌కేసర్, మార్చి 16, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ పురపాలక సంఘం చైర్‌పర్సన్ ముల్లి పావనిపై కౌన్సిలర్లు అవిశ్వాసం ప్రవేశపెట్టారు. మున్సిపాలిటీలోని మొత్తం 18 మంది కౌన్సిలర్లకు గాను 12 మంది కౌన్సిలర్లు అవిశ్వాసం నోటీసుపై స ంతకాలు చేసి మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిఆర్ఓ హరిప్రియకు అందజేశారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డితో పాటు కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి, బొక్క సంగీత, బండారి అంజనేయులు, కొమ్మిడి అనురాధ, నస్రీన్‌సుల్తానా, సల్లూరి నాగజ్యోతి, చిల్కూరి హేమలత, షేక్‌జహంగీర్, బండారి వసంత, బేతాల నర్సింగ్‌రావులు చైర్‌పర్సన్ పావనిపై అవిశ్వాసం పెట్టారు. మున్సిపల్ చట్టం 2019 సెక్షన్ 37 ప్రకారం అవిశ్వాసం తీర్మాణం కోసం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని వారు కోరారు.



కలెక్టరేట్‌లో డిఆర్ఓ హరిప్రియకు నోటీసు అందజేస్తున్న ఘట్‌కేసర్ మున్సిపల్ వైస్‌చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్లు

## కరాటే నేర్చుకోవడం ద్వార బాలికలకు ఆత్మరక్షణ

**సీఐ శ్రీధర్‌రెడ్డి**



విద్యార్థులకు బహుమతులను అందిస్తున్న సీఐ శ్రీధర్

**బొంరాస్‌పేట్,మార్చి16,ప్రభాతవార్త :** పాఠశాల స్థాయిలో కరాటే నేర్చుకోవడం ద్వార బాలికలకు ఆత్మ రక్షణ ఉటుందని కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి అన్నారు.బొంరాస్‌పేట్ మండలం రేగడిమైలారం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికల ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో పాఠశాల ఎచ్ఎం శం కరయ్య అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహు మతులను అందించారు.కరాటే నేర్చుకున్న విద్యార్థులు చేసిన ప్రదర్శనలను చూసి సీఐ వారిని అభినం దించారు. విద్యార్థులు కరాటే నేర్చుకోవడం ద్వార శారీరక దృఢత్వంతోపాటు మానసికంగా అభివృద్ధి చెందుతారని విద్యార్థుల్లో కరాటే ద్వార ఆత్మస్థైర్యం పెరుగుతుందని ప్రతి ఒక్కరు కూడా కరాటే నేర్చు కోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యావతి,మల్లేషం, వెంకటయ్య, రాజశేఖర్,నాగజ్యోతి,ఎస్ఓ సరస్వతి,మల్లేషం,కరాటే టీచర్ కరీం, సాయిలు,జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు అట్లాస్‌ల పంపిణీ

**-ఎంఈఓ రాంరెడ్డి**



అట్లాస్ పుస్తకాల పంపిణీ చేసిన దృశ్యం

**బొంరాస్‌పేట్,మార్చి16,ప్రభాతవార్త :** కిసాన్‌బంద్,విద్యావంతు వేదిక ,సేల్స్ ఫోర్స్ ఆధ్వర్యంలో చౌదర్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేజీబివి,చెట్టుపల్లితాండ,బోట్లోనితాండ ఆశ్రమ పాఠశాలల్లో, బాలికల పాఠశాల కొడంగల్ విద్యార్థులకు 2వందల మంది విద్యార్థులకు అట్లాస్ పుస్తకాలు, తెలుగు, ఇంగ్లీస్ మీడియం పుస్తకాలను మండల విద్యాధికారి రాంరెడ్డి చేతుల మీదుగా శనివారం విద్యార్థులకు అందించడం జరిగిందని విద్యావంతు వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్ తెలిపారు. విద్యావంతు వేదిక అధ్వర్యంలో రైతు ఆత్మహత్యలు చేసుకున్న వారి కుటుంబాలకు,ఒంటరి మహిళాలకు,పేద విద్యార్థులకు 2004 నుండి వారికి అవసరమైన సహయ సహకారాలు చేస్తున్నమని అన్నారు. పేద విద్యార్థులకు సహయం చేయడం తమకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని వారు తెలిపారు.రానున్న రోజులలో విద్యా ర్థులకు పూర్తి సహకారాలు అందించడంతోపాటు విద్యాభివృద్ధికి తోడ్డడతామని కిసాన్‌బంద్, సేల్స్ ఫోర్స్ సభ్యులు దీప్‌సంగాని,సంతోష్,సతీష్,విద్య, హారిక,గౌరవ్, రోహన్,చరిత్,ఇషిక,ఆయుషి,శివాని, అన్షమాన్, అఖిల తెలిపారు.ఈ కార్యక్రమంలో చౌదర్‌పల్లి ఎచ్ఎం శ్రీహరిరెడ్డి,టీవివి జిల్లా కార్యదర్శి బాకారం చంద్రశేఖర్,కోశాధికారి గౌరారం గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పిఎస్ జిల్లా సదస్సును విజయవంతం చేయాలి

**-ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కొండ ఆశోక్**



కరపత్రం విడుదల చేస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

**బొంరాస్‌పేట్,మార్చి16,ప్రభాతవార్త :** ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆదేశాలతో బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని భూలక్ష్మి చౌరస్తా అంబేద్కర్ విగ్రహంకు పూలమాలవేసి ఎంఆర్‌పిఎస్ అనుబంధ సంఘాలతో కలిసి రాష్ట్ర కార్యదర్శి కొండ ఆశోక్ జిల్లా సదస్సు కరపత్రంను విడుదల చేశారు. కొడంగల్ పట్టణంలో మార్చి 25వ తేదిన నిర్వహించే వికారాబాద్,నారాయణపేట్ జిల్లాల సదస్సును విజవంతం చేయాలని పిలుపునిచ్చారు.వివిధగ్రామా, మండల, నియోజకవర్గ కమిటీలు కొడం గల్ పట్టణం లో నిర్వహించే జిల్లా సదస్సుకు ఎంఆర్‌పిఎస్,మాదిగ,మాదిగ ఉపకులాలు, కులసంఘాలు అధికసంఖ్యలో తరలివచ్చి సదస్సును విజయవంతం చేయాలని వారు పిలుపున్చిరు. ఈ కార్యక్రమంలో బొంరాస్‌పేట్ మండల అధ్యక్షులు శ్రీనివాస్, వెంకటయ్య,కోస్గి దస్తప్ప,గౌరగళ్ళ కృష్ణమౌర్య,డి శ్రీనివాస్, బాబు, అశోక్,కాశప్ప,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కలిసి కట్టుగా పనిచేయాలి

**కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జి పామెన భీంభరత్**



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పామెన భీంభరత్

**చేవెళ్ల,మార్చి 16 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కలిసికట్టుగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జీ పామెన భీంభరత్ అన్నారు. శనివారం చేవెళ్ల మండల పరిధిలోని కమ్మెట గ్రామ బీజేపీ నాయకులు బీజేపీ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి పామెన భీంభరత్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...పార్టీకోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మన ప్రాంతాన్ని మరింతగా అభివృద్ధి చేసుకుందామన్నారు. ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మన్ గోనే ప్రతాప్‌రెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.